శుక్రవారం
28 మార్చి
2025

పేజీలు : 06
సంపుటి : 04
సంచిక : 120

TELTEL/2021/81079
ఆంధ్రప్రదేశ్
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
ఎడిటర్ : అనిల్ కుమార్
హైదరాబాద్ | CIRCULATED FROM TELANGANA AND ANDRAPRADESH

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



# 2027 నాటికి పోలవరం పూర్తి

- నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం
- ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు
- కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ
- పోలవరం నిర్వాసితులతో సిఎం చంద్రబాబు
- పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక

**ఏలూరు,అక్షరవిజేత :** ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసి తులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితు లందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమ య్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలే దని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందని తెలిపారు.. 400 కోట్లతో డయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త డయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు.

వివరాలు 2లో

# ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

- చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం
- త్వరలోనే దీశీయంగా క్యాబ్ సర్వీసులు
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ,అక్షరవిజేత :** ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేం దుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్ ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపా రంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కు వ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే

వివరాలు 2లో

## ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ

# స్థానాలకు ఎన్నికలు

- కూటమి, వైసీపీ మధ్య పోటాపోటీ
- ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగ్గకుండా 144 సెక్షన్ అమలు

**అమరావతి,అక్షరవిజేత :** ఏపీలో స్థానిక సంస్థల స్థానాల 28 ఎంపీపీలు, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధానంగా కూటమి , వైసీపీ మధ్య పోటీ నెలకొంది. కాగా కడప జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో అక్కడ వైసీపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశము ంది. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎంపీపీ ఎన్నికలో ఉత్కంఠత నెల కొంది. గతంలో ఎంపీపీగా ఉన్న శాంతకు మారి మరణంతో ఇక్కడ ఎంపీపీ ఎన్నిక జరు గుతోంది 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎంపీటీసీ ఎన్నికల్లో అప్పటి వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ఒక్క ఎంపీటీసీ కూడా టీడీపీకి దక్కలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి సంబంధించిన కొంతమంది ఎంపీటీసీలు టీడీపీలో చేరారు.

వివరాలు 2లో



# దర్శకుడు రమేష్ సోదరి మృతి

## - సంతాపం తెలిపిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి,అక్షరవిజేత :** టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

వివరాలు 2లో

# హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

- కాశీనాయన ఆలయాన్ని కూల్చేస్తే చర్యలేవి
- ఎక్స్ వేదికగా జగన్ తీవ్ర స్పందన



**అమరావతి,అక్షరవిజేత :** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో ఆలయాల కూల్చివేతలు, హిందూ ధర్మంపై కొనసాగుతున్న దాడులపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. దేవుడు అంటే భక్తి, భయం ఉన్నది ఎవరికి? ఎవరి హయాంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లింది? ఎవరి హయాంలో హైందవ ధర్మాన్ని పరిరక్షించారు? కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రసిద్ధ కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు, రాష్ట్రంలో ఆలయాలపైన, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ప్రత్యక్ష సాక్ష్యాలు కావా? అని జగన్ ప్రశ్నించారు. ఇక, అటవీ ప్రాంతంలో ఉన్న కాశినాయన క్షేత్రంలో నిర్మాణాల నిలిపివేతతో పాటు- వాటి తొలగింపుపై 2023 ఆగస్టు 7న కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇచ్చింది అని మాజీ సీఎం జగన్ తెలిపారు. కానీ, ఆ క్షేత్ర పరిరక్షణకు మా ప్రభుత్వం నడుంబిగించిన

వివరాలు 2లో

## పోలవరాన్ని నాశనం చేసిందే

# చంద్రబాబు

## - మాజీమంత్రి అంబటి రాంబాబు ఫైర్



**అమరావతి,అక్షరవిజేత :** పోలవరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి చంద్రబాబు గత జగన్ ప్రభుత్వంపై అన్నీ అబద్దాలే మాట్లాడుతున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఏపీ సీఎం పోలవరం ప్రాజెక్టును సందర్శించి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనపై విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాంబాబు తిప్పికొట్టారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించినట్లు రుజువు

వివరాలు 2లో



# మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

- ఆగ్రహం వ్యక్తంచేసిన పండితులు, భక్తులు
- ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్

**అమరావతి,అక్షరవిజేత :** తిరుమలలో శ్రీవారి ఆలయం నుంచి విమానం మళ్లీ ప్రయాణించింది. గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఆలయంపై నుంచి దూసుకెళ్లింది. ఆలయంపై నుంచి విమానాలు వెళ్లడం ఆగమశాస్త్రానికి విరుద్ధం. ఈ వ్యవహారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే నో ఫ్లయింగ్ జోన్‌గా తిరుమలను ప్రకటించాలని అనేక సార్లు కేంద్ర పౌర విమానయాన శాఖను తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది. అయినా, తమ విజ్ఞని

వివరాలు 2లో

# భూసంస్కరణలపై కీలక నిర్ణయం

## - అసైన్‌మెంట్కమిటీల ఏర్పాటు

**అమరావతి,మార్చి 27 :** భూ సంస్క రణల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అసైన్మెంట్ కమిటీలను

వివరాలు 2లో

# ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

- ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు



**అమరావతి,అక్షరవిజేత :**లిక్కర్ స్కాంపై ఎక్సైజ్ జ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేశారు.. ఏపీలో వైసీపీ హయాంలో ఐదేళ్లపాటు లిక్కర్ స్కామ్ జరిగిందన్న ఆయన.. ఇది జగమెరిగిన సత్యం.. ఢిల్లీ లిక్కర్ స్కామ్.. ఏపీ లిక్కర్ స్కామ్ ముందు పీనట్స్ అంత ఉందని పేర్కొన్నారు.. లిక్కర్ స్కామ్ అతి పెద్ద స్కామ్ అని మొదటినుంచి మేం చెబుతున్నాం.. వైసీపీ నుంచి బయటకు వచ్చి మా పార్టీ నుంచి గెలిచిన ఎంపీ లావు పార్లమెంట్ లో చెప్పారు.. ఇదే విషయంపై కేంద్ర హోంమంత్రికి వినతి పత్రం కూడా ఇచ్చారని తెలిపారు.

వివరాలు 2లో



## దర్శకుడు రమేష్ సోదరి మృతి

(మొదటి పేజీ తరువాయి)

దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి మాదాసు సత్యవతి హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధప డ్డాను. సత్యవతి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుం టున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. సత్యవతి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## కొడాలి నానికి జగన్ పరామర్శ

### - ఫోన్ చేసి ఆరోగ్యంపై ఆరా

**అమరావతి,మార్చి 27** :వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని ఫోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. నానికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని నిర్ధారించిన ఏఐజీ వైద్యులు.. వైద్య పరీక్షల్లో గుండె సంబంధిత సమస్యలున్నట్లు, మూడు వాల్వ్ బ్లాక్ అయినట్లు- వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. త్వరలోనే ఆపరేషన్ కూడా చేయాల్సి ఉంటు-ందని నాని కుటు-ంబ సభ్యులకు ఏఐజీ డాక్టర్లు సమాచారం ఇచ్చారు. ఇక, డాక్టర్లతో మాట్లాడి కొడాలి నాని అనారోగ్యంపై వాకబు చేసి ధైర్యంగా ఉండాలని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బంధువులు, సన్నిహితులు, కార్యకర్తలు ఆందోళనకు గురవుతారనే ఉద్దేశంతో నాని ఆరోగ్యంపై ముందుగా వెల్లడించని వైసీపీ నేతలు.. అయితే, నిన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిరావడంతో హైదరాబాద్ లోని కొండాపూర్ గల ఏఐజీ ఆసుపత్రిలో అతడ్ని జాయిన్ చేశారు. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో కొడాలి నాని చికిత్స పొందుతున్నారు.

## పోలవరాన్ని నాశనం చేసిందే చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబుయేనని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగాయని వెల్లడించారు. అబద్దాలు చెప్పటంలో అందరికన్నా పెద్దవాడు, నిజాలు చెప్పటంలో అందరికన్నా చిన్నవాడు చంద్రబాబేనని ఎద్దేవా చేశారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఇందులో డబ్బుల మళ్లింపు ఎక్కడ ఉంటు-ందని ప్రశ్నించారు.

## మళ్లీ తిరుమల ఆలయంపై వెళ్లిన విమానం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం పట్టించుకోవడం లేదని మండిపడింది. ఇటీవల శాఖ ప్రస్తుత మంత్రి, ఏపీ నేత రామ్మోహన్ నాయకుడు సైతం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు లేఖ రాశారు. ఇటీవల తరుచుగా విమానాలు శ్రీవారి ఆలయంపై నుంచి వెళ్తున్నాయి. అయితే, గతంలో పోలిస్తే ఇవాళ గోపురానికి సమీపంపైనే విమానం వెళ్లింది. ఈ చర్యపై భక్తులు మండిపడుతున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రి వెంటనే స్పందించి తిరుమల దేవస్థానాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఉగాది ఉత్సవాలకు భారీగా భద్రత

**శ్రీశైలం,మార్చి 27:** శ్రీశైలం భ్రమరాంబ మల్లికా ర్జున స్వామి సన్నిధిలో జరుగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అక్కడ క్కడ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకుని బ్రహ్మో త్సవాలకు భారీగా భద్రతా సిబ్బందిని మోహరించినట్లు- ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంకిత భావంతో, నిరంతరం అప్రమ త్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రాయలసీమలోని నంద్యాల, కుర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, వంద మంది ఎస్సైలు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఆర్మ్‌డ్ పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు, మరో వంద బంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తులో మోహరించినట్లు- పేర్కొన్నారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో సుమారు 800 సీసీ కెమెరా లు, మూడు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు- చేసినట్లు- పేర్కొన్నారు. ట్రాఫిక్ కోసం 15 బ్లూకోట్స్, పది రక్షక్ వెహికి ల్స్‌ను వినియోగించనున్నట్లు- పేర్కొన్నారు.



## 2027 నాటికి పోలవరం పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభజన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

## ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

(మొదటి పేజీ తరువాయి)

అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందు కోసం సహకార టాక్సీ ఎలాట్ ఫారమ్ అందు బాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటిం చారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లంల్ల÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే ఢిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా ఢిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

## హిందూ ధర్మంపై ఎవరి హయాంలో దాడులు

(మొదటి పేజీ తరువాయి)

మాట వాస్తవం కాదా?.. ఈ అంశంపై అప్పటి కేంద్ర మంత్రికి నేనే స్వయంగా లేఖరాసి కాశినాయన క్షేత్ర పరిధిలో ఉన్న 12.98 హెక్టార్ల భూమిని అటవీశాఖ నుంచి మినహాయించాలని కోరాను.. మా ఐదేళ్ల పాలనలో కాశినాయన క్షేత్రానికి వ్యతిరేకంగా ఎవ్వరూ ఒక్క చర్య కూడా తీసుకోలేదు.. ఆలయాల పట్ల, ఆధ్యాత్మిక కేంద్రాల పరిరక్షణ పట్ల మాకున్న చిత్తశుద్ధికి నిదర్శనం ఇది అని జగన్ తెలిపారు. మరోవైపు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల నుంచే ఇదే కాశినాయన క్షేత్రంలో ఏం జరిగిందో రాష్ట్రం అంతా చూస్తోంది అని వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక ప్రసిద్ధ క్షేత్రంపై బుల్డోజర్లు నడిపి కిరాతకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాలతో, ఆర్డీఓ పర్యవేక్షణలో కూల్చివేస్తూ వచ్చారు. అయితే, డిప్యూటీ- సీఎం పర్యవేక్షణలో ఉన్న పర్యావరణ, అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఇచ్చిన కూల్చివేత ఉత్తర్వులతో హిందూ ధర్మంపైన, ఆధ్యాత్మిక క్షేత్రాలపైన దాడి చేశారని మండిపడ్డారు. ఇక, ఈ కూటమి ప్రభుత్వం వచ్చాకే వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్టను దిగజారుస్తూ జరిగిన తిరుమల లడ్డూ దుష్ప్రచార వ్యవహారమైనా, టీ-టీ-డీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా తొక్కిసలాటలో భక్తులు మరణించిన ఘటన విషయంలోనైనా, ఇప్పుడు కాశీనాయన క్షేత్రంలో గుడి కూల్చివేశారని జగన్ తెలిపారు.

## భూసంస్కరణలపై కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు- చేసింది.. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. జిల్లా ఇంఛార్జ్ మంత్రి చైర్మన్ గా.. జిల్లా మంత్రి.. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే.. జాయింట్ కలెక్టర్.. ఆర్డీవో సభ్యులుగా కమిటీ ఏర్పాటు- చేసింది ప్రభుత్వం.. ఇక, ఈ అసైన్మెంట్ కమిటీల్లో ప్రత్యేక ఆహ్వానితుడుగా ఆ ప్రాంత ఎమ్మెల్సీ కూడా ఉండనున్నారు.. ప్రభుత్వ భూమిని గుర్తించడం.. పేదలకు భూమి ఇవ్వడం.. ఆయా జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటు- చేసింది ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి సర్కార్.. అసైన్మెంట్ కమిటీ-ల ఏర్పాటుతో భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది.. కాగా, గత ప్రభుత్వ హయాంలో భారీ ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి.. అవకతవకలు జరిగా యని టీ-డీపీ, జనసేన, బీజేపీ నేతలు ఆరోపిస్తూ వచ్చారు. పలు సందర్భాల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ కూడా ఈ అంశాలను ప్రస్తావించిన విషయం విదితమే..

## ఢిల్లీ లిక్కర్ కన్నా ఎపి లిక్కర్ అతిపెద్దది

(మొదటి పేజీ తరువాయి)

విజయసాయి రెడ్డి కూడా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి లిక్కర్ స్కామ్ లో వైఎస్ జగన్ ఏజెంట్ గా ఉన్నాడని చెప్పారన్న ఆయన.. వాళ్ల నాయకులే ఇదంతా చెబుతున్నారు.. లిక్కర్ లో ప్రతి దశలో స్కామ్ జరిగిందని ఆరోపించారు..రాష్ట్రం ఈ స్కామ్ వల్ల వేల కోట్ల ఆదాయం కోల్పోయిందన్నారు మంత్రి కొల్లు.. దీనివల్ల పక్క రాష్ట్రాలు బాగుపడ్డాయన్న ఆయన.. 99 వేల కోట్లు- నగదు లావాదేవీలు జరిగాయి.. లిక్కర్ స్కామ్ పై సీఐడీ, సిట్ విచారణ జరుగుతోందన్నారు.. మరోవైపు, బియ్యం కేసు ఇంకా విచారణ దశలో ఉందని పేర్ని నాని గుర్తు పెట్టు-కోవాలని సూచించారు.. ముందస్తు బెయిల్ వచ్చిందని ఏది పడితే అది వాగితే పేర్ని నానికి బాగోదని వార్నింగ్ ఇచ్చారు.. నాసిరకం బ్రాండ్స్ వల్ల అనేక మంది చనిపోయారు.. సరైన సమయంలో అందరూ అరెస్ట్ అవ్వక తప్పదని పేర్కొన్నారు మంత్రి కొల్లు రవీంద్ర.. కాగా, ఏపీ లిక్కర్ స్కామ్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు.. తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి కూడా లిక్కర్ స్కామ్‌పై చర్చించిన విషయం విదితమే..




## ఏపీలో 28 ఎంపిపీ, 23 వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో ఎవరు ఎంపీపీగా ఎన్నిక అవుతారన్న ఉత్కంఠత కలిగిస్తోంది. పశ్చిమగోదావరి జిల్లా.. అత్తిలిలో ఎంపీపీ ఎన్నిక సందర్భంగా ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ కూటమి, వైసీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. వైసీపీకి చెందినవారు కారుమూరి నివాసం నుండి ఎంపీటీసీలతో వెళుతుండగా అక్కడ వారిని టీడీపీ కూటమి నేతలు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేశారు. బిక్కవోలు మండలం బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ ఎన్నికయ్యారు. ఏపీలోనే తొలి బీజేపీ ఎంపీపీగా తేతలి సుమ గెలిచారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. తేతలి సుమను అభినందించారు. కడప జిల్లాలో ఉమ్మడి కడప జడ్పీచైర్మెన్ గా వైసీపీకి చెందిన రామగోవింద రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఒకే నామినేషన్ రావడంతో ఎన్నికైనట్లు కలెక్టర్ వెల్లడించారు. కడప పరిషత్ ఛైర్మన్ పదవికి తాము పోటీ చేయడం లేదని టీడీపీ కూటమి ప్రకటించింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో జడ్పీ చైర్మన్‌గా రామ గోవిందరెడ్డి చేత కలెక్టర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనకాపల్లి జిల్లాలో సబ్బవరం మండలం, నారపాడులో వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతో ంది. గతంలో వైస్ ఎంపీపీగా ఉన్న చొక్కాకుల గోవింద్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. దానికి ఈ రోజు ఎన్నిక జరుగుతోంది. దీంతో ఎంపీటీసీలు జనసేన అభ్యర్థి మామిడి లక్ష్మిని వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో నందిగామ మండల ఎంపీపీ ఎన్నిక జరగనున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 14 మంది ఎంపీటీసీలు ఉండగా వైసీపీ 13 గెలిపొందగా టీడీపీ ఒకరు గెలుపొందారు. వైసీపీ నుండి ఒకరు టీడీపీలోకి చేరారు. దీంతో ప్రస్తుతం టీడీపీకి ఇద్దరు, వైసీపీకి 12 మంది సభ్యులు ఉన్నారు.ఎన్నికపై ఉత్కంఠత నెలకొంది. ఏలూరు జిల్లాలో కైకలూరు వైస్ ఎంపీపీ ఎన్నిక జరుగుతోంది. ప్రధానంగా టీడీపీ కూటమి, వైసిపి మధ్య పోటీ నెలకొంది. మొత్తం 22 మంది ఎంపీ టీసీలకు ఒకరు మరణించగా, మరొకరు రాజీనామా చేయగా 20 మంది మధ్య పోటా పోటీ నెలకొ ంది. కూటమికి పది వైసీపీకి పది మంది ఉండటంతో పోటీ ఉత్కంఠతగా మారింది. ఎన్నిక జరిగే ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు.

## పిఠాపురం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### • అధికారులతో సమీక్షించిన పవన్



**అమరావతి,మార్చి 27:** పిఠాపురం అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఫోకస్ పెట్టారు.. ఇకపై వరుసగా సమీక్షలు నిర్వహించాలనే నిర్ణయానికి వచ్చారు.. పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ- సీఎం పేషి అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అధికారులతో గురువారం నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు పవన్. అధికారులతో రివ్యూలో కీలక సూచలను చేశారు.. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని ఆదేశించారు.. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా పోలీస్ శాఖ చులకన అవుతోందన్న ఆయన.. ప్రతివారం పిఠాపురం అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పురోగతిని పరిశీలించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్న ఆయన.. వేసవిలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం ఉండ కూడదు.. సమ్మర్ స్టోరేజీ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశాను.. పిఠాపురం - ఉప్పాడ రైల్వే గేటు- వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగాం.. రూ.59.7 కోట్లు- నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.. ఇక, ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాం.. 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాం.. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సీహెచ్‌సీ నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాం.. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు- నిధులు వచ్చాయని సమీక్ష సమావేశంలో డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు.





# ఉద్యోగుల బకాయిలు చెల్లించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు.... వెంగల్ రెడ్డి

**ఒకటవ తేదీన నే జీతాలు చెల్లిస్తున్న ప్రభుత్వం**
**ఉద్యోగుల బకాయిలు 6200 కోట్లు చెల్లింపు.**



**అక్షర విజేత:నందికొట్కూర్:**,గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన వివిధ రకాలైన పెండింగ్ బకాయిలను చెల్లించిన కూటమి ప్రభుత్వానికి ఉద్యోగుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కర్నూలు జిల్లా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంగల్ రెడ్డి తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని స్థానిక ఎన్జీవో భవనంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నో సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలు తీర్చడంలో సఫలీకృతం అయిందని ఆయన అన్నారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాల్సిన 6200 కోట్ల బకాయిలను చెల్లించడంతో ఉద్యోగులకు ఊరట లభించింది అన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏ పి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శివరెడ్డి, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రతినెల 1వ తేదీన నే ఉద్యోగులకు జీతాలను అందజేస్తుందన్నారు. పెన్షనర్లకు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించడం హర్షించదగ్గ విషయం అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో,బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఆయన విమర్శించారు. ప్రతి ఉద్యోగికి ఓటు హక్కు ఉందని తమ సమస్యలను పరిష్కరించకపోతే ఎన్నికలలో గుణపాఠం తప్పదు అన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ ఉద్యోగులపై కొందరు ప్రజాప్రతినిదులు ఉద్యోగులపై తమ ప్రతాపం చూపుతున్నారని ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని చెప్తున్నప్పటికీ కొందరు ఉద్యోగులపై అమర్యాదగా వ్యవహరిస్తూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం ఈ దృష్టి సారించాలన్నారు. దాదాపుగా 3 వేల కోట్లు సిపిఎస్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జేఏసీ చైర్మన్ కృష్ణుడు, జిల్లా ఇన్చార్జి కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ,జిల్లా సహాఅధ్యక్షులు కాశన్న ,కర్నూలు సిటీ అధ్యక్షులు ఏ రాముడు ,నందికొట్కూర్ తాలూకా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ,ఉపాధ్యక్షులు రాజశేఖర్ ,వరలక్ష్మి ,మహిళా ఆర్గనైజ్ సెక్రెటరీ వెంకట లత, చెంచన్న ,మాదన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓటు బ్యాంకు రాజకీయం కోసమే...గోన

**వర్గీకరణతో మాల. మాదిగలకు నష్టం..!**
**ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం**
**రాజకీయ పబ్బం కోసం వర్గీకరణ**
**రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోన.. నాగరాజు**





**అక్షర విజేత నందికొట్కూరు ,:**ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణతో మాల మాదిగలకు నష్టం తప్ప ఏ ప్రయోజనం లేదని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు తెలిపారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో మాల సంఘాల జేఏసీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల సంఘాల జేఏసీ కార్యాలయాన్ని రాయలసీమ గౌరవ అధ్యక్షులు చెరుకూరి అశోక రత్నం ప్రారంభించారుఅనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గోన నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో అత్యుత్సాహం ప్రదర్శించి టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ చేసి దళితులలోని ఒక వర్గానికి దగ్గరయ్యారని అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశంలోనే 1200 కులాలు అస్పృశ్యత ,అంటరానితనం అనుభవిస్తున్న వారందరినీ ఒకే వేదికపై తెచ్చి వారికి ఆర్థిక,రాజకీయ,ఉద్యోగాలలో రిజర్వేషన్ పొందుపరిచారన్నారు. అయితే వీటిని విడదీయడానికి గాని చేర్చడానికి గాని వీలు లేదని రాజ్యాంగం లోని 341 అధికరణ ద్వారా గట్టిగా నొక్కి చెప్పబడింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో మాలలు అధికంగా ఉన్నారని వర్గీకరణ వల్ల మాలలకు జరిగిన నష్టం ఏమీ లేదని అయితే దీనివల్ల మాదిగలే అధికంగా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ రాజకీయాలకు దళితులను వర్గీకరణ పేరుతో వేరు చేయడం తప్ప ఒరిగిందిఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో అధికార పార్టీలు రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ చేశారని వీటిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. మాలలంతా ఐక్యంగా జేఏసీ ఆధ్వర్యంలో జరిగే వర్గీకరణ వ్యతిరేక పోరాటంలో పాల్గొని మాలలు సత్తా చూపించాలని చెరుకూరి అశోక్ రత్నం పిలుపునిచ్చారు ఈ. కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తమ్మడపల్లె ఏసేపు, పబ్బతి శివప్రసాద్, డాక్టర్ దామరేకుల రాజు, విశ్రాంత ఎస్పై పెరుమాళ్ళ జాన్, డాక్టర్ నల్లమల్ల ఎర్రన్న ,పాలమ్రి నాగరాజు, శీను, నేరేడు పుల్లన్న, మేకల సుధాకర్, దరగయ్య , నక్క మల్లయ్య, అరె రాజు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు





**అక్షర విజేత, దేవరపల్లి :**గోపాలపురం నియోజకవర్గంలో సినీ నటుడు మెగా పవర్ స్టార్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కవులూరి సత్తిబాబు, జిల్లా చిరంజీవి యూత్ అసోసియేషన్ సెక్రెటరీ రుద్ర శ్రీను ఆధ్వర్యంలో, దేవరపల్లి మండలం, గొల్లగూడెం వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, మరియు మండల నాయకులతో కలిసి, వృద్ధులు, వికలాంగులు సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. అనంతరం వృద్ధులకు వికలాంగులకు భోజనాలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సువర్ణ రాజు మాట్లాడుతూ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చాలా మంచి వ్యక్తి,ఆయన ఎన్నో సేవా భావం కలిగిన వాడు, వాళ్ళ బాబాయ్ పవన్‌కళ్యాణ్ లాగాఎంతో మంచి మనసుతో ఎంతోమందికి సాయం చేసే కార్యక్రమాలను చూసాము. ఆయన భార్య ఉపాసనతో కలిసి హాస్పిటల్స్ పరంగా ఎంతో పేదప్రజలకు సేవలందించిన విధానాన్ని మనం చూసున్నాము. అలాగే ఇలాంటి మంచి పనులు ఇంకా ఎన్నో చేసుకుంటూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకుంటూ ఇంకా మరిన్ని అవార్డులతో ఇప్పుడు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి యంత్రపాటి రాజు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగరాజు, నాలుగు మండలాల అధ్యక్షులు మరియు గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు... చొడసాని బాపిరాజు, పోలనాటి రాజేంద్ర, గుడిసె శివకృష్ణ, పోసిన గణపతి, సనారి,తెలికిచర్ల గ్రామ ప్రెసిడెంట్ చిట్టిబాబు, పసుపులేటి ప్రసాద్, కంబాల సత్తిబాబు, గండ్రుతు ఉమా, కాళ్ళ వెంకటరత్నం, వీర మహిళలు కవల సీతారత్న సూర్యకుమారి, తలారి సౌజన్య, తదితర జనసైనికులు పాల్గొన్నారు

# సంఘ సభ్యుల సహకారంతో సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తుంది

**సొసైటీ పర్సన్ ఇన్చార్జి కె ఉషారాణి**



**అక్షర విజేత, దేవరపల్లి :**దేవరపల్లి మండలం దేవరపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజనసభ సంఘ కార్యాలయం నందు గురువారం జరిగింది సొసైటీ కార్యదర్శి కల్లూరి సత్య శ్రీనివాస్ శర్మ వార్షిక నివేదికను చదివి వినిపించారు. సంఘంలోని సభ్యులు షేరు ధనం ఒక కోటి 27 లక్షల 42 వేల 787 రూపాయలు, సభ్యుల %శ్రీ% సేవింగ్ డిపాజిట్లు 57 లక్షల 51 వేల 74 రూపాయలు ఫిక్స్ డిపాజిట్లు 9 కోట్ల 23 లక్షల 6,769 డిసిసిబి నిమిత్తం 14 20 36 9 24 అప్పు చెల్లించవలసి ఉందని తెలిపారు 2025 26 సంవత్సరాలకు10.90.000 అంచనా బడ్జెట్లో ఆమోదించారు. ఈ కార్యక్రమానికి సొసైటీ పర్సన్ ఇన్చార్జి ఉషారాణి మాట్లాడుతూ రైతుల సహకారం సంఘ సభ్యుల సహకారంతో సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు ప్రభుత్వ ఆదేశాల మేరకు రికార్డులను కంప్యూటర్ రీ కరుణ.చేస్తున్నామని ఏప్రిల్ నుండి సంఘ సేవలన్నీ ఆన్లైన్లో జరపబడతాయని తెలియజేశారు. ప్రస్తుతం సంఘం ద్వారా రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక అప్పులు బంగారు నగర హామీపై రైతు నేస్తం అప్పులు ఇస్తున్నామని అన్నారు. రైతులకు అవసరమైన ఎరవులు విత్తనాలు మరియు నిత్యవసర వస్తువులను అందిస్తున్నామని. ప్రతి ఏడాది నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం సహకార వారోత్సవములు పురస్కరించుకుని సొసైటీ పరిధిలోని ఐదు నుండి పదవ తరగతి లో ప్రథమ శ్రేణులు అయిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులకు శుద్ధి చేయబడిన మద్దినీటిని అతి తక్కువ ధరకు అందిస్తూ సంఘం ద్వారా బియ్యం సరసమైన ధరకు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కరుటూరి శ్రీనివాస్, కవల శ్రీనివాస్, ఉండవల్లి కృష్ణారావు, కొండపల్లి దొరయ్య, సుంకర సుబ్రహ్మణ్యం, యాగంటి బుల్లబ్బాయి తదితర సంఘ సభ్యులు, సొసైటీ సిబ్బంది గుడ్ల వెంకటేశ్వరరావు, పసుపులేటి రాధాకృష్ణ, కవల రమేష్, కుంజర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ చరణ్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):** ప్రముఖ సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తణుకు రోడ్డులోనే బస్టాప్ వద్ద రాష్ట్ర చిరంజీవి యువత ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జనసేన నాయకులు మాజీ కౌన్సిలర్ పాలూరి వెంకటేశ్వరరావు, ప్రభాస్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు నీలపాల దినేష్ , పార్టీ జిల్లా కార్యదర్శి మద్దాల మణికుమార్, చిరంజీవి యువత రాష్ట్ర కార్యదర్శి గట్టు గోపికృష్ణ, నియోజకవర్గ కన్వీనర్ రౌతు సామరాజు, నల్లగంచల రాంబాబు, జగతా సోమశేఖర్, మట్ట రాంబాబు, కర్రీ సత్యనారాయణ, అడబాల రామారావు, మలపాకు చిట్టి, లింగంపల్లి శ్రీనివాస్, బాల బొమ్మలు శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఇద్దరి నుండి 23 మద్యం సీసాలు స్వాధీనం**
**మద్యం విక్రేతల మీద కేసు నమోదు**
**ఎక్సైజ్ సీఐ ఎస్ .ఆర్ ..నాయక్**



**అక్షర విజేత,నందికొట్కూర్ :** గ్రామీణ పట్టణ ప్రాంతాలలో బెల్టు దుకాణాలు నిర్వహించిన అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ ఎస్ .రామాంజనేయులు నాయక్ హెచ్చరించారు. గురువారం కర్నూలు అసిస్టెంట్ కమీషనర్ అర్. హనుమంతరావు, నంద్యాల ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు జూపాడుబంగ్లా మండల పరిధిలోని పారుమంచాల గ్రామానికి చెందిన వడ్డే మహేష్ (12) మద్యము సీసాలు, నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన వడ్డే రమేష్ వద్ద (11) అనే వ్యక్తుల వద్ద మద్యము సీసాలు, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు .అనంతరం నందికొట్కూరు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారుఈ దాడులలో కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సుభాషిణి నందికొట్కూరు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జఫ్రుల్ల, సిబ్బంది శంకర్ నాయక్, శివన్న, మధుసూదన్‌రెడ్డి,రామాంజనేయులు,సంధ్యా రాణి, విద్యా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి సర్పంచ్ పై వచ్చిన ఆరోపణల పై విచారణకు వచ్చిన కందుకూరు డిఎల్పిఓ..



**అక్షర విజేత ఉదయగిరి :**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ కార్యదర్శి బెజవాడ ప్రసన్నకుమారి పై సర్పంచ్ మోపిన అభియోగాలు మేరకు విచారించిన కావలి డిఎల్పిఓ గారు సస్పెండ్ చేయవలసిందిగా జిల్లా పంచాయతీ అధికారి నెల్లూరు వారికి నివేదిక సమర్పించిన తరువాత డిపిఓకార్యదర్శిని సస్పెండ్ చేయమని కోరుతూ కలెక్టర్ కు సిఫారసుచేయడం డిపిఓ నివేదిక మేరకు కార్యదర్శి ని సస్పెండ్ చేయడం జరిగింది ఈ సస్పెండ్ ను సవాలు చేస్తూ కాటేపల్లి పంచాయతీ వాసులు షేక్ జిలాని, మోలబంటి మాలకొండయ్య ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ఫిర్యాదు చేయడం తదనంతరం సమాచార హక్కు చట్టం ద్వారా కార్యదర్శి పై మోపబడిన 46 లక్షల నిధుల దుర్వినియోగం సంబంధించి ఆధారాలు సేకరించగా సదరు సస్పెండ్ అయిన కార్యదర్శి కేవలం 7 లక్షల 65వేల రూపాయలు మాత్రమే డ్రా చేయడం జరిగింది. అదికారులు నివేదికలో చూపిన విధంగా 46 లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం సంబంధించి సదరు విచారణ చేసిన అధికారులు తప్పుడు నివేదిక ఇచ్చారని కావున గతంలో విచారణ చేసిన అధికారులు కాకుండా మార్చుమని కోరగా స్పందించిన కలెక్టర్ గారు కందుకూరు డిఎల్పిఓ వారిని విచారణ అధికారిగా నియమించారు ఈరోజు విచారణకు వచ్చి ఆయన ఫిర్యాదుదారులు సర్పంచ్ పై మోపబడిన అభియోగాలపై సర్పంచ్ ని పలు ప్రశ్నల ద్వారా వారి వివరణ తీసుకున్నారు. గ్రామంలో ఖర్చు చేసిన నిధులు ఎవరు ఖాతాలో జమ అయ్యాయి. సదరు సర్పంచ్ గ్రామంలో ఉన్నారా లేదా గ్రామ సభలు నిర్వహించారా లేదా 14,15 ఆర్థిక సంఘం నిధులు ఎందుకు వెనక్కు వెళ్ళాయి అని అరాతీయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# నవోదయ ప్రవేశ పరీక్షలో విజయం సాధించిన విక్టరీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు అభినందన కార్యక్రమం...





**అక్షర విజేత కోటనందూరు:** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం 2025 బి26 సంవత్సరం ,నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో సంచలన విజయాన్ని సాధించిన విక్టరీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు విక్టరీ యాజమాన్యం అభినందన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త వెలగా వెంకట కృష్ణారావు, ఎంపీపీ లగుడు శ్రీనివాస్, అనుకుల రిచర్డ్ సామ్యూల్ పాల్గొని సీట్లు సాధించిన ప్రతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణా రావు,ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ విక్టరీ స్టడీ సర్కిల్ సెంటర్ కోటనందూరులో ఏర్పాటు చేసిన దగ్గర నుండి నవోదయలో ప్రతి సంవత్సరం సీట్లు ఎక్కువగా సాధిస్తుందని, గ్రామీణ ప్రాంతాలలో అల్ప జ్ఞానంతో ఉన్న విద్యార్థులను అత్యున్నత జ్ఞానం కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయులకు అతి పెద్ద ఛాలెంజ్ అని అందులో విక్టరీ స్టడీ సర్కిల్ విజయవంతం అయిందని కొనియాడుతూ విక్టరీ స్టడీ సర్కిల్ ఉపాధ్యాయులను ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేద,మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత మైన భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విక్టరీస్టడీసర్కిల్ అధినేత పి. చిన్ని మాస్టర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నవోదయసీట్లు సాధించిన11మందివిద్యార్థులకుటుంబసభ్యులుపాల్గొనివిక్టరీయాజమాన్యంను అభినందించారుద

# ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం ....



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం తుని నాన్ భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం గురువారం జరిగినది. ఫిజియోథెరపీ డాక్టర్ సోమేశ్వరరావు 14మంది చిన్నారులకు అవసరమగు పలు రకాల వ్యాయామాలు చిన్నారులచేత చేయించారు. కేంద్రంలో నేర్చుకున్న విద్యను ఇంటి వద్ద చేయటం వలన అంగవైకల్యం తగ్గించవచ్చున్నారు. ఇంటి వద్ద చేయు వ్యాయామాలు, పౌష్టికాహారాలు పై చిన్నారుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో మిగిలి వారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న ఫిజియోథెరపీని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కేంద్రాన్ని ఎంఈఓ -2 రామకృష్ణ విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి లు రాంబాబు ,శ్రీనివాస్, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి



**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**(గణపవరం) ప్రజలు నాటు సారాకు మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలని తాడేపల్లిగూడెం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వరాజ్య లక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాటు సారా నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమాన్ని గణపవరం మండలం ఎస్ కొండేపాడు లో గురువారం నిర్వహించారు. సభకు గ్రామ సర్పంచ్ సీతాలం వీరలక్ష్మి అధ్యక్షత వహించారు. నాటు సారా సేవించడం వల్ల కలిగే దుష్ప్రయోజనాలను అనారోగ్యాలను ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ప్రజలకు వివరించి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సారాయి విక్రయించడం గాని సేవించడం గాని చేయకూడదని తీర్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్ పుల్లయ్య నాయుడు, విఆర్ఓ అడబాల రామకృష్ణ ప్రసాద్, మహిళా పోలీస్ శివరాణి, ఎస్సైలు మురళీమోహన్రావు, దొరబాబు సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఈ ఎస్ ఆసుపత్రిలో విలేకరుల సమావేశం



**అక్షర విజేత కుప్పం:** కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రిలో గురువారం విలేకరుల సమావేశం ఆసుపత్రి యాజమాన్యం ఏర్పాటు చేశారు. పి ఈ ఎస్ మెడికల్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... శిశువుకు అరుదైన శాస్త్ర చికిత్స అందించి శిశు ప్రాణాన్ని కాపాడమన్నారు. 40 వారములు నిండిన తర్వాత ప్రసవం జరుగుతుందన్నారు. కానీ రోగికి పురిటి నొప్పి అధికం కావడంతో 27 వారాలకే శస్త్ర చికిత్స అందించి ఆరోగ్యవంతమైన ప్రసవం డాక్టర్లు కల్పించారన్నారు. ఈ సమావేశంలో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ రాజేంద్ర నాయుడు, ప్రొఫెసర్ హరిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏవి సోమసుందర్ కు కేఎల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం...



**అక్షరవిజేత,భీమవరం :** మెకానికల్ ఇంజనీరింగ్ డిపా ర్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న అవంత్స వెంకట సోమ సుందరకు కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ మెకానికల్ ఇంజనీరింగ్ లో డాక్టర్ ప్రధానం చేసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం తరపున వైస్ ప్రెసిడెంట్ ఎస్వి రంగరాజు డాక్టర్ ఏవి సోమసుందర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమసుందర్ మాట్లాడుతూ కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి ఏడుకొండల పర్యవేక్షణలో" అలగారిథమ్ డెవలప్మెంట్ ఫర్ రోబోటిక్ పాత్ ప్లానింగ్ అండ్ మోషన్ సిములేషన్ ఇన్ ఆటోమేటిక్ వెల్డింగ్"అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేసిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కే సురేష్ బాబు మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఎక్కువ మంది పీహెచ్డీలు పూర్తి చేశారని ఫలితంగా విద్యార్థులుకు మంచి విద్య అందించగలుగుతున్నారని పేర్కొన్నారు. డాక్టరేట్ పొందిన ఏవి సోమసుందర్ ను అభినందించారు.

## శ్రీఆదిలక్ష్మిరాజ్యలక్ష్మీపోలేరమ్మ అమ్మవారికి అప్పన వీర వెంకట సత్యవరప్రసాద్,అనిత దంపతులచేగరగకు అభిషేకం...





**అక్షరవిజేత,భీమవరం:** శ్రీఆదిలక్ష్మిరాజ్యలక్ష్మీపోలేరమ్మ అమ్మవారు దేవాల యంలోఈ రోజు ఉదయం 7.00గం.లకు అప్పన వీర వెంకట సత్యవర ప్రసాద్, అనిత దంపతుల చేగరగకు అభిషేకం,అమ్మవారికికుంకుమపూజలు,ప్రసాదవితరణజరిగినది.దేవాలయంలోచండీహోమం జరిగింది.భక్తులువిరివిగా అందరు వొచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులుఅయ్యారుఇట్లుకార్యనిర్వహణాధికారిజివిస్సీతారామ రాజు

# భూ సమస్యల పరిష్కారానికి రీ సర్వే






**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):** భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రీసర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా సర్వేయర్ జాషువా పేర్కొన్నారు. మండలంలోని కృష్ణయ్యపాలెంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. సభకు సర్పంచ్ బేతపూడి వెంకట సుబ్బ లక్ష్మి అధ్యక్షత వహించారు. గ్రామంలోని రైతులకు రీ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే నవాబుపాలెంలో విజయవంత మైంది అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉన్న తమ దృష్టికి తీసుకురావచ్చు అన్నారు. రీ సర్వేచేసే ప్రాంతాల వివరాలను రైతులకు ముందస్తుగా తెలియ జేస్తామని అందరూ సహకరించాలని కోరారు. ఉపసర్పంచ్ బేతపూడి వెంకటేశ్వరరావు మాట్లాడు తూ రైతులకు భూ సర్వే పై పూర్తి అవగాహన కల్పించి వారి సూచనలు తీసుకుని ముందుకు వెళ్లాలని అప్పుడే సర్వే విజయ వంతం అవుతుంది అన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చక్రవర్తి, రెవెన్యూ కార్యాలయ పర్యవేక్షకులు కాళీ కృష్ణ, వీఆర్వో రాంబాబు,కార్యదర్శి హరికిషోర్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ నాణ్యమైన వస్త్రాలకు కేరాఫ్ మినిస్టర్ వైట్...



భీమవరంలో మినిస్టర్ వైట్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :** సాంప్రదాయ నాణ్యమైన స్వదే శీ వస్త్రాలకు కేరాఫ్ మినిస్టర్ వైట్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం పిపి రోడ్ లో మినిస్టర్ వైట్ షోరూంను గురువారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. సరసమైన ధరల్లో నాణ్యమైన ధోతీలు, షర్టులు ఒకేచోట లభించడం సంతోషదాయకమన్నారు. మినిస్టర్ వైట్ కంపెనీ సిబిఓ సురేష్ రామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారతదేశం వ్యాప్తంగా 40 షోరూంలున్నాయి, ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, తణుకు, కాకినాడ, విజయనగరం, పలాస లతోపాటు భీమవరంలో 6వ షోరూమ్ ప్రారంభించామని, త్వరలో తెలంగాణలో రెండు షోరూంలను ప్రారంభిస్తామన్నారు. తెల్ల షర్టులు, కలర్ షర్టులు సిల్క్, లినెన్ షర్టులు మా ప్రత్యేకత అని, ఒకటో సంవత్సరం పిల్లల దగ్గర నుంచి 16వ సంవత్సరం పిల్లల వరకు అన్ని రకాల ఉత్పత్తులు



లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఆశిష్, కిషోర్, ఆంధ్ర ఏరియా సేల్స్ మేనేజర్ జహిరుద్దీన్, బండి రమేష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ,కిరణ్, లంకి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాం....



భీమవరం పట్టణంలో సుమారు రూ కోటి లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు...

**అక్షరవిజేత,భీమవరం :** భీమవరం నియోజక వర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తు న్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్



ఎమ్మెల్యే పుల పర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం పట్టణంలోని 5 వార్డులలో సుమారు రూ కోటి 2 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీలకు గురువారం ఎమ్మెల్యే అంజి బాబు,రాజ్యసభ మాజీసభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకు స్థాపనలు చేశారు. ముందుగా 34వ వార్డులో రూ 19 లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్, 35వ వార్డు వంశీకృష్ణ నగర్లో 29.02 లక్షలతో సీసీ డ్రైన్, 36వ వార్డులో రూ 10 లక్షలతో సీసీ రోడ్డు, 37వ



వార్డులో రూ 34 లక్షలతో సీసీ రోడ్డు, సీసీ డ్రెయిన్, 39వ వార్డు బైపాస్ రోడ్డులో రూ 10.10 లక్షలతో బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని అన్ని వార్డులోను సీసీ రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేస్తున్నామని, మోడరన్ నియోజక వర్గంగా భీమవరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు, వార్డు పెద్దలు, ఇన్ ఛార్జ్లు, కార్యకర్తలు, అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహతో మెగాభిమానులు సేవా కార్యక్రమాలు...



భీమవరంలో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్బంగా రక్తదాన శిబిరం...

**అక్షరవిజేత,భీమవరం :** సామాజిక స్పృహతో మెగా భిమానులు సేవా కార్యక్ర మాలు నిర్వహించడం అభినందనీయమని అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉండపల్లి రమేష్ నాయుడు అన్నారు. సినీనటులు మెగాపవర్ స్టార్ రామ్ చరణ్



పుట్టినరోజు సందర్భంగా మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఆర్ఆర్ఆర్ సినిమాలో రాంచరణ్ నటన కారణంగా విదేశాల్లో సైతం అభిమానులను సంపాదించుకు న్నారని, రాం చరణ్ మగధీర, రంగస్థలం వంటి సినిమాల్లో తనదైన నటనతో అలరించారని, చిరంజీవి తనయుడిగా సినీ అరంగేట్రం చేసిన రాంచరణ్ సమాజ సేవ గుర్తు చేసేలా ప్రతి సినిమాలో ఓ మెసేజ్ ఇస్తూ వస్తున్నారని అన్నారు.టౌన్వైడ్ మెగా ఫాన్స్ అధ్యక్షుడు చల్లా రాము మాట్లాడుతూ రామ్ చరణ్ తన నటనతో దక్షిణాది రాష్ట్రాల్లో తండ్రికి తగ్గ తనయుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని, భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాల విజయాలతో ముందుకు వెళ్లాలని, 50 మంది మెగా అభిమానులు రక్తదానం చేశారని తెలిపారు.కార్యక్రమంలో యాసా అనిల్,కెవిఎల్ నర్సింహారావు, కె వరం, కొప్పినీడి బాబి, కొప్పర్తి కోటి, తోట శేషు,యడ్లపల్లి రాంబాబు,చింతా లక్ష్మణ్, నాగిడి శ్యామ్, మునగాల సంజయ్, రాట్నాల శ్రీనివాసరావు, పితాని కృష్ణ, జాడ చిన్న, కోటిపల్లి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం ఇండియన్ బ్యాంకు ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

**అక్షర విజేత కుప్పం :** కుప్పం పట్టణంలోని ఇండియన్ బ్యాంకు కుప్పం బ్రాంచ్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి గురువారం ప్రారంభించారు. భువనేశ్వరి మాట్లాడుతూ... మహిళలు అంటే ప్రత్యేకమైన శక్తి అనుకున్నది సాధించేంతవరకు నిద్రపోరని పేర్కొన్నారు. పొదుపు సంఘాలు మహిళలకు ఉపయోగపడుతుందని సూచించారు. అనంతరం ఇండియన్ బ్యాంక్ కు కుప్పం క్లస్టర్ పేరున మహిళా సంఘాలకు 30 కోట్లు చెక్కును నారా భువనేశ్వరి అందించారు. అనంతరం పొదుపు సంఘాలకు శాంక్షన్ టికెట్లు మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో కుప్పం బ్రాంచ్ ఇండియన్ బ్యాంక్ సిబ్బందులు, మహిళా పొదుపు సంఘ లీడర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.







# అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ ను పరామర్శించిన మాజీ మంత్రి రాజా





**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, బొద్దవరం గ్రామానికి చెందిన సర్పంచ్ వేగి లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని కోలుకొని ఇంటికి తిరిగి వచ్చిన తరువాత మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు పరామర్శించారు. ఈ మేరకు బొద్దవరంలోని ఆమె నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట ఎంపీపీ లగుడు శ్రీనివాస్, వైసీపీ మండల కన్వీనర్ చింతకాయల చినబాబు, కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ గొర్లి రామచంద్రరావు, వాణిజ్య విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు వెలగా వెంకటకృష్ణాజి, లెక్కల భాస్కర్, ఉల్లూరి శ్రీను, దొడ్డి బాబ్జి, సర్పంచులు నల్లమిల్లి గోవిందు, జిగటాల వీరబాబు, లెక్కలు ఉపేంద్ర, వైసిపి నాయకుడు సుర్ల రాజు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రచ్చమర్రిలో త్రాగునీటి సమస్య పై పరిశీలించిన ఎంపిడిఓ రాధా





**అక్షర విజేత మంత్రాలయం :**మంత్రాలయం మండల పరిధిలోని రచ్చమర్రి గ్రామంలో తాగునీటి సమస్య పై ఎంపిడిఓ రాధ ఆరా తీశారు. గురువారం గ్రామంలో ఎస్సీ కాలనీ, మాలపల్లి రహదారి, మాధవరం రహదారిలో ఉన్న కాలనీలో పర్యటించి గ్రామస్తులతో మమేకమై నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి ఎద్దడి అంత తీవ్రంగా లేదని సమీపంలో నీటి గుమ్మలు ఉన్నాయని, దాని ద్వారా నీటి సరఫరా అవుతోందని చెప్పారు .ఆర్వో ప్లాంట్లు నుంచి కూడా గ్రామస్తులు తాగునీటిని కొని తెచ్చుకుంటున్నారని త్వరలో జలజీవన్ మిషన్ ద్వారా నీటిని సరఫరాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమే వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరాముడు గ్రామ కార్యదర్శి రామకృష్ణ, వైసిపి నాయకులు మేకల నారాయణ ఉన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆగ్రహం



**అక్షరవిజేత,. పోలవరం:**అంజలి సూసైడ్ వెనుక ఎవరున్నా ఎంతటి వారున్న వదిలేదు – పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఐసియూలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న అంజలి,విధి నిర్వహణలో ఉండగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ అంజలి,రాజమండ్రి కిమ్స్ బొల్లినేని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు .కిమ్స్ రాజమండ్రి లో పనిచేసే దీపక్ అనే సూపర్ వైజర్ టార్చర్ పెట్టాడంతో సూసైడ్ కు యత్నించిన అంజలి, వివరాలు అడిగి తెలుసుకుంటున్న పోలవరం ఎమ్మెల్యే. కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కుటుంబ సభ్యులకు హామీ ఇచిన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, మరియు జనసేన పార్టీ ఉమ్మడి గోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్ గారు.మీరు అధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన శాసనసభ్యులు.కిమ్స్ వైద్యనిపుణులతో ప్రస్తుత అంజలి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్స్ నీ కోరిన ఎమ్మెల్యే బాలరాజు చిర్రి.విషయం గురించి హోం మినిస్టర్ తో, డి.ఎస్.పి తో ఫోన్ లో మాట్లాడి ఈ చర్యకు పాల్పడ్డ వారిపై త్వరితగతిన విచారణ జరపాలని కోరారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో కచ్చితంగా న్యాయం జరుగుతుంది, ఈ విషయం అవసరమైతే దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరకు తీసుకువెలైన న్యాయం జరిగేలా చూస్తామని కుటుంబానికి ,మీడియా ముఖంగా భరోసా కల్పించారు.హాస్పిటల్ యాజమాన్యాన్ని వెంటనే నాగ అంజలి ప్రస్తుత పరిస్థితి గురించి బుల్లెట్ విడుదల చేయాలని ఆదేశించారు

## సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సిబ్బందికి రెండు నెలల వేతనాలు అందజేత. ఎమ్మెల్యే బలరామ కృష్ణ.



**అక్షర విజేత. దేవీపట్నం:** గతంలో సుమారు 24 నెలలకు పైగా జీతాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సత్యసాయి ఉద్యోగులకు ఎమ్మెల్యే బలరామకృష్ణ అండగా నిలిచారు. జీతాలులేక జీవితాలు దుర్భరంగా మారి కష్టాల పడుతున్న ఉద్యోగులను చూసి చలించిపోయారు. ఉద్యోగుల జీతాల సమస్యను... జీవితాల సమస్యను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లి దృష్టికి తీసుకువెళ్లిన సంగతి మనందరికీ తెలిసిందే..ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లను పలుపర్యాయాలు కలిసి సత్యసాయి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించారు. ముఖ్యంగా గ్రామీణ నీటి సరఫరా సక్రమంగా ముందుకు సాగించడానికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో ఆయన కార్యాలయంలోనే భేటీ అయ్యి... సత్య సాయి ఉద్యోగుల జీతాల సమస్య పరిష్కరించాలని కోరారు.ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకృషితో సిబ్బందికి రెండు నెలలు జీతాలు మంజూరు చేయించి నేడు రాజమండ్రి ఆర్ & బి గెస్ట్ హౌస్ నందు వారికి జీతాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యుల కందుల దుర్గేష్ , తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి చేతుల మీదుగా చెక్కును అందజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ.

## అనంతగిరి మండల పరిధిలో అంగనవాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం..

**సీ.డి.పి.ఓ సంతోష్ కుమారి...**



**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండల పరిధిలో అంగనవాడీ ఆయాలు,మినీ అంగనవాడీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు తీసుకుంటున్నట్లు అనంతగిరి మండల CDPO సంతోష్ కుమారి తెలిపారు.అంగనవాడీ ఆయాల ఖాళీలు:
1)వాలసి పంచాయితీ-వాలసి 2)ఎన్.ఆర్.పురం-పెదకోనాల 3)అనంతగిరి -బారజోల 4)లుంగపర్తి -పులుసుమామిడి 5)టాకూరు -బొరిబొరివలస
మినీ అంగనవాడీ కార్యకర్త ఖాళీ:-
1చిలకలగెడ్డ-వెంకయ్యపాలెం మినీ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.కావున ఆయా గ్రామాల వాసులు ఏప్రిల్ 10 వ తేది లోపున దరఖాస్తులు ఇవ్వాలన్నారు.ఆయా గ్రామాలలో నివసిస్తున్న,పది పాసైన 35 సంవత్సరాల వయస్సు లోపై వివాహితలు అర్హులు అని తెలిపారు.

## బంగారు పల్లకిలో మృతిక బృందావనం ఊరేగింపు



**అక్షర విజేత మంత్రాలయం :**మంత్రాలయం పుణ్యక్షేత్ర శ్రీ మఠంలో కొలువైన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం అర్చకులు మృతిక బృందావన్ బృందావనాన్ని బంగారు పల్లకిలో ఉంచే ఊరేగించారు ప్రవచనమండపంలో మృతిక బృందావన సేవ చేయించి భక్తుల పేరు పై పుత్ర నామాల మీద సంకల్ప పూజలు నిర్వహించారు అనంతరం కృతిక బృందావన పల్లకి లోంచి పండితులు వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం చుట్టూ ఊరేగించారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బొర్రా పాఠశాలలో కార్పెంటర్ దినోత్సవం



**అక్షర విజేత అనంతగిరి:**అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం బొర్రా పంచాయితీ బొర్రా గేటువలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో బొర్రా లో కార్పెంటర్ యూనియన్ నాయకులు సత్యనారాయణ,సంతోష్ కుమార్, రాజేష్,పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కార్పెంటర్ దినోత్సవ రోజును జరుపుకున్నారు.సత్యనారాయణ పాఠశాలలో మరమ్మతుకు గురైన ఫర్నిచర్లను ఉచితంగా మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కార్పెంటర్లను గుర్తించి వారి యొక్క నైపుణ్యత పనుల నిర్వహణను గూర్చి తెలుపుతూ కార్పెంటర్ దినోత్సవాన్ని కేటాయించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.

## జామా మసీదులో ముస్లింలకు ఇస్తారు విందు



**అక్షర విజేత ఇల్లంతకుంట:**మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లింలకు రంజాన్ మాసం పురస్కరించుకొని గురువారం రోజున ఇఫ్తార్ విందును మాజీ ఎంపీటీసీ సభ్యుడు వొగ్గు నర్సయ్య యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా వొగ్గు నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ హిందూ, ముస్లింలు ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంతో ఐక్యతతో, ప్రేమానురాగాలతో ఉంటారన్నారు.ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాస దీక్ష ఎంతో నిష్టగా చేయడం అభినందనలు అన్నారు ఈ కార్యక్రమంలో జామమసీదు ప్రెసిడెంట్ నయీం, అజీమ్, హసీఫ్ రజాబి మునీర్, బాబా, ఫయిమ్, జావిద్, ముబీన్, తాజ్, ఇమ్రాన్, హబీబ్, అశు, సోహెల్, సలవుద్దీన్, పాల్గొన్నారు.

## మన ఆరోగ్య పరిరక్షణకు ప్లాస్టిక్ ను నిషేధించాలి...




**అక్షరవిజేత,భీమవరం :** మన ఆరోగ్య పరిరక్షణ కు ప్లాస్టిక్ మానివేయాలని, ప్లాస్టిక్ నిషేధం మనందరి బాధ్యత అని చినరంగని పాలెం పస్తుల సాగరం మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోడే వెంకటరావు అన్నారు.భీమవరం పురపాలక సంఘం,శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి గుడ్డ సంచులను పంపిణీ చేశారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, నిర్వహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూఈ పాఠశాల ఎకో క్లబ్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పై చేస్తున్న విషయాలు అభినందనీయమని అన్నారు.అనంతరం ఏకో విద్యార్థులు డ్రమ్ముల వాయిద్యాలతో ప్లాస్టిక్ నిషేధంపై ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపినాథ్,విద్యార్థులు పాల్గొన్నారు

## బాల్యం నుంచి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయాలి...



**అక్షరవిజేత,భీమవరం :** బాల్యం నుంచి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియ చేయవలసిన బాధ్యత అందరిపైన ఉందని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ చిక్కా వేణు గోపాల మూర్తి, డైరెక్టర్ సిహెచ్ మధులత అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో జరుగుతున్న ఉగాది వేడుకల్లో భాగంగా గురువారం విద్యార్థులకు భగవద్గీత,శతకపద్యాల పోటీలను నిర్వహించారు. వారు మాట్లాడుతూ భవితరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.నిర్వాహకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ 29మంది విద్యార్థులకు భగవద్గీత,శతకపద్య పోటీలను నిర్వహించామని అన్నారు.

## వైకాపా రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా రామచంద్రరావు.



**అక్షర విజేత కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా గొర్లి రామచంద్రరావు నియమితులయ్యారు. కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం, జగన్నాధపురం గ్రామానికి చెందిన రామచందర్రావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. కోపరేటివ్ చైర్మన్గా మండల పార్టీ ప్రెసిడెంట్ గా అనేక సేవలందించారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఈయనను గుర్తించి పార్టీ రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. మాజీ మంత్రి రాజా తో పాటు మండల పార్టీ ప్రెసిడెంట్ చింతకాయల చినబాబు, ఎంపీపీ లగుడు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభినందనలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి, మాజీ మంత్రి రాజాకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పటిష్టతకు పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎమ్మెల్యే మద్దిపాటి పీఏ గా లక్ పతి



**గోపాలపురం అక్షర విజేత:**గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు పర్సనల్ అసిస్టెంట్ గా లక్ పతిను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే ఎన్నికల జరిగి దాదాపు సంవత్సరం కావస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు పిఏ లను ఏర్పాటు చేయలేదు. దీనితో మద్దిపాటి పీఏగా గెజిటెడ్ ర్యాంక్ ఉన్న ఉద్యానవన శాఖ అధికారి లక్ పతిని ప్రభుత్వం నియమించారు. ఇకనుండి ఆయన ఎమ్మెల్యే కు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాల ఏర్పాటు, పర్యవేక్షించడం వంటివి పి ఏ హోదాలో చేపట్టనున్నారు.

## ఫోటో- మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు

**పండగను తలపించేలా పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

**మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు**



**అక్షర విజేత, కొయ్యూరు:**టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈనెల 29 శనివారం టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పండగను తలపించేలా గ్రామ గ్రామాన నిర్వహించనున్నట్టు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు తెలిపారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పంచాయతీలో పార్టీ స్థూపాలు నిర్మించి, ఘనంగా పండగ వాతావరణంలో పార్టీజెండా ఎగురవేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. మండలంలోని పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.



## ప్రవీణ్.పగడాల మృతి పై చింతలపూడిలో నిరసన




**అక్షరవిజేత,.చింతలపూడి:-** క్రైస్తవ బోధకుడు ప్రవీణ్.పగడాల మృతిపై సమగ్ర దర్యాప్తు చేసి నిజ నిజాలు తేల్చి దోషులను కఠినంగా శిక్షించాలని చింతలపూడి మండల పాస్టర్లు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చింతలపూడి బోస్ బొమ్మ సెంటర్ లో నిరసన తెలిపారు.దైవ జనుడు పాస్టర్ ప్రవీణ్ హత్య జరిగినట్లు సంఘటన సూచిస్తుందని,దీని పై ప్రభుత్వం వేగ వంతమైన దర్యాప్తు చేపట్టేలాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పాస్టర్లు సువర్ణ రాజు,జాషువా,దయాకర్, స్పెయిన్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో - వైసిపి మండల నూతన అధ్యక్షుడు బిడిజన అప్పారావు

**నాపై ఉంచిన నమ్మకాన్ని, వమ్ము చేయను..!**
**ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజుకు కృతజ్ఞతలు- వైసిపి మండల నూతన అధ్యక్షుడు 'బిడిజన'**



**అక్షర విజేత,కొయ్యూరు మార్చి 27:**తనపై ఉంచిన నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనని, మండలంలో పార్టీ బలోపేతానికి మరింత తన వంతు కృషి చేస్తానని వైసిపి మండల నూతన అధ్యక్షుడుగా నియమింపబడిన మండలంలోని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరుల తో మాట్లాడుతూ - తనకు ఈ అవకాశం ఇచ్చిన పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నాయకులు కార్యకర్తలు మధ్య ఎటువంటి విభేదాలు లేకుండా చూస్తానని, గ్రూపు రాజకీయాలకు తావివ్వబోనని అన్నారు. ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తూ, ప్రజల తరపున పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తూ, తద్వారా పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు.

## రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలి

**అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం..**



**అక్షర విజేత అరకులోయ:**రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలి.ప్రజలకు సూచించిన అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఈ రోజు అనగా 27 గురువారం విశాఖపట్నం వెళ్తుండగా సుంకరమెట్ట గ్రామ సమీపంలో నిన్న బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ఏక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో పరిశీలించిన అరకు ఎమ్మెల్యే పరిశీలన అనంతరం రోడ్డు ట్రాఫిక్ జామ్ జరగకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను పోన్ ద్వారా ఆదేశించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని ప్రజలకు కోరారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధికార ప్రతినిధి కొర్ర గాసీ మరియు తదితరులు ఉన్నారు.

## అరచేతిలో దురద పెడితే నిజంగానే డబ్బులు వస్తాయా..? జ్యోతిష్య నిపుణులు ఏం చెబుతున్నారంటే..



హిందూ మతంలో శకునాల శాస్త్రం చాలా ముఖ్యమైనది. దీనిలో శరీరానికి సంబంధించిన అనేక శుభ, అశుభ సంకేతాలను వివరించారు. వీటిలో ఒకటి అరచేతిలో దురద. కొంతమందికి అకస్మాత్తుగా అరచేతిలో దురద అనిపించడం ప్రారంభిస్తుంది. వారు తరచు గా దీనిని విస్మరిస్తారు. అరచేతిలో దురద శుభప్రదమా లేదా అశుభప్రదమా, అది ఏ అరచేతి దురదగా ఉందో, అది పురుషుడిదా లేదా స్త్రీదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. పురుషులు, స్త్రీలకు అరచేతిలో దురద దేనిని సూచిస్తుందో తెలుసుకుందాం.హిందూ మతంలో శకునాల శాస్త్రం చాలా ముఖ్యమైనది. దీనిలో శరీరానికి సంబంధించిన అనేక శుభ, అశుభ సంకేతాలను వివరించారు. వీటిలో ఒకటి అరచేతిలో దురద. కొంతమందికి అకస్మాత్తుగా అరచేతిలో దురద అనిపించడం ప్రారంభిస్తుంది. అరచేతిలో దురద శుభప్రదమా లేదా అశుభప్రదమా, అది ఏ అరచేతి దురదగా ఉందో, అది పురుషుడిదా లేదా స్త్రీదా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. అరచేతిలో దురద దేనిని సూచిస్తుందో తెలుసుకుందాం.పురుషుల కుడి అరచేతిలో దురద శుభప్రదంగా పరిగణించబడుతుంది. పురుషుల ఎడమ అరచేతిలో దురదను అశుభంగా భావిస్తారు. స్త్రీల ఎడమ అరచేతిలో దురద శుభప్రదంగా పరిగణించబడుతుంది. అదే సమయంలో స్త్రీల కుడి అరచేతిలో దురదను అశుభంగా భావిస్తారు. మహిళలకు కుడి చేతిలో దురద దురదృష్టానికి సంకేతంగా చెబుతారు. కుడి చేతిలో దురద అంటే మీరు ఆర్థిక నష్టాన్ని చవిచూడవచ్చు. అనవసరమైన వస్తువులకు డబ్బు ఖర్చు చేయాల్సి రావచ్చు. అదే, ఎడమ అరచేతిలో దురద అంటే మీరు డబ్బుకు సంబంధించిన కొన్ని శుభవార్తలను అందుకుంటారు. కొంత అదృష్టం కలిసి వస్తుందని చెబుతారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ఎన్నిక




**అక్షర విజేత, కొయ్యూరు :** జర్నలిస్టుల సమస్యల పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ముందుంటారని, హౌసింగ్ , అక్రిటేషన్ మంజూరికై ఎల్లవేళలా ప్రభుత్వంతో చర్చిస్తున్నామనీ ఏపిడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు హామీ ఇచ్చారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కాఫీ హౌస్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ప్రింట్ మీడియా నుండి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి.డి .చక్రవర్తినీ, ఉపాధ్యక్షుడిగా కొయ్యూరు పాత్రికేయుడు (నేషనల్ న్యూస్ ఎక్స్ప్రెస్) ధన్యం రాజు సత్యనారాయణను, ప్రధాన కార్యదర్శిగా షేక్ రెహమాన్ తుల్లా (అరకు) , సహాయ కార్యదర్శి డి.రామ చంద్రరావు (పాడేరు), కోశాధికారిగా టి. సుఖీల్ కుమార్(పాడేరు), సభ్యులు పి. దేముడు బాబు (పాడేరు), వి .శ్రీను (జి. మాడుగుల) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే ఎలక్ట్రానిక్ మీడియా నుండి జిల్లా అధ్యక్షుడిగా రాజవొమ్మంగి పాత్రికేయుడు ఈక శ్రీను బాబు (ఇమేజ్) ను, సహాయ కార్యదర్శిగా వీర్రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా నుండి పాడేరు, అరకు, కొయ్యూరు, రాజవొమ్మంగి, చింతపల్లి మండలాల ఏపీడబ్ల్యూజే ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి




**అక్షరవిజేత,. పోలవరం:**రైతులు త్యాగం చేసి పోలవరం కోసం భూములు ఇచ్చారు - రైతులకు మొదట్లో చాలా తక్కువ పరిహారం ఇచ్చారు - నిన్న మొన్నటి వరకూ నిర్వాసితులను పట్టించుకున్న నాథుడు లేడు - పోలవరం పూర్తి కోసం ఏడు మండలాలు ఏపీలో కలపాలని అప్పట్లో మోదీని డిమాండ్ చేశాను - జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రూ.10 లక్షలు పరిహారం ఇస్తానన్నారు - జగన్ అధికారంలోకి వచ్చాక పైసా కూడా విదిల్చలేదు - వరదలు వచ్చినప్పుడు కూడా అప్పటి సీఎం జగన్ పట్టించుకోలేదు - ఎప్పుడో పూర్తి కావాల్సిన ప్రాజెక్టును జగన్ పక్కన్నపెట్టారు - 2019లోనూ టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది - ఆలస్యం కావడంతో పోలవరం ఖర్చు భారీగా పెరిగిపోయింది - నేను సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనిచేశా - ఐదేళ్లలో 33 సార్లు పోలవరాన్ని సందర్శించాను- వీలైనంత త్వరగా పరిహారం ఇచ్చే ప్రయత్నం చేస్తాం - కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు -పేర్ల తొలగింపుపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటాం - 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తాం - పునరావాసాలు ఇచ్చిన తర్వాతే ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తాం - దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం - పోలవరంలో నీళ్లు వదిలే ముందే పునరావసం పూర్తి చేస్తాం - మన ఎన్డీయే ప్రభుత్వం వచ్చింది.. సకాలంలో పూర్తి చేసుకుందాం- రూ829 కోట్లు నేరుగా నిర్వాసితుల ఖాతాల్లోకి వేసిన ఘనత మాది అని సీఎం చంద్రబాబు అన్నారు ఎట్టి పరిస్థితుల్లో 2027 పోలవరం పూర్తి చేస్తామని ఆయన అన్నారు

## హితాన్ని బోధించే పండుగ రంజాన్

**ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి:**క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు.గురువారం 36 వార్డులో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫారుక్ ఆధ్వర్యంలో 120 నిరుపేద కుటుంబాలకు తోపా పంపిణీ చేసి మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పారుఖ్ ఈరోజు తన సొంత నిధులతో 36 వార్డులో ఉన్న పేద ముస్లింలకు తోపాను అందించడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ఆనాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరిం చి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు.ముస్లింలు అతి పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని,ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్ధనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాన్ను ఆకాశం నుంచి నేల మీదకు పంపించారని ముస్లింల ఈ నమ్మక మని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వెలుగు వెంకన్న షఫీ ఉల్లా, కాంగ్రెస్ నాయకులు యాట ఉపేందర్, జ్యోతి కరుణాకర్,తండు శ్రీనివాస్,వల్దాస్ దేవేందర్, అబ్బాస్, మురళి, జావీద్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ గోగుల శ్రీను, సమీర్, ఆసిఫ్, రెహమత్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధ్యాయ సమస్యలపై సీఎం సానుకూలంగా స్పందించారు - ఏ టి ఏ అధ్యక్షులు రాంబాబు





**అక్షర విజేత / బుట్టాయిగూడెం:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తవుతుంది, కాపర్ డ్యాం, డయాఫ్రమ్ వాల్, ప్రాజెక్టుకు సంబంధించిన అనేక అంశాలను జలవనురుల శాఖ మంత్రి మరియు ప్రాజెక్ట్ అధికారుల నుండి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యలపై ఏ టి ఏ అధ్యక్షులు జలగం రాంబాబు వినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ భాషా పండితుల అప్ గ్రేడేషన్ చేయాలని, ఉపాధ్యాయుల నైట్ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు.జీవో నెంబర్ 3కు ప్రత్యామ్నాయంగా షెడ్యూల్ ప్రాంతం నియామక చట్టం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గిరిజన ప్రాంతం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాంబాబు ముఖ్యమంత్రి విన్నవించారు. సమస్యలను సానుకూలంగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ టి ఏ గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా రమేష్ మరియు జె ఏ సి వైస్ ఛైర్మన్ కురసం దుర్గారావు పాల్గొన్నారు.

## కళ్ళ ఒత్తిడిని తగ్గించే మ్యాజిక్ ఫార్ములా..! 20-20-20 రూల్ తో గుడ్‌బై చెప్పండి..!



మన కంటి ఆరోగ్యం మెరుగుపడాలంటే కొంత జాగ్రత్త తీసుకోవాలి. కంటి వ్యాయామాలు చేయడం, పోషకాహారం తీసుకోవడం, UV కిరణాల నుండి కళ్ళను కాపాడుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం వంటి చర్యలు అవసరం. స్క్రీన్ టైమ్ ఎక్కువైతే 20-20-20 నియమాన్ని పాటించడం మంచిది.వివిధ దూరాల్లో ఉన్న వస్తువులపై దృష్టి పెట్టడం క్రమం తప్పకుండా కంటి వ్యాయామాలు చేయడం ద్వారా కంటి దృష్టి మెరుగవుతుంది. ఇలా క్రమం తప్పకుండా చేస్తే దృష్టి మరింత పదును పెరుగుతుంది.విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారం.. ముఖ్యంగా క్యారెట్లు, పాలకూర తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఈ ఆహారాలు కంటికి కావాల్సిన పోషకాలు అందించి దృష్టిని సహజంగా మెరుగుపరుస్తాయి.సన్ గ్లాసెస్ ధరించడం వల్ల UV కిరణాల ప్రభావం నుంచి కళ్లను కాపాడుకోవచ్చు. దీని ద్వారా ఎక్కువ సమయం బయట ఉన్నా కళ్లకు రక్షణ లభిస్తుంది. అలాగే దృష్టి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడుతుంది.తరచుగా రెప్పలు కొట్టడం వల్ల కళ్లలో పొడిబారడం తగ్గుతుంది. అలాగే ఒత్తిడిని తగ్గించేందుకు ఇది సహాయపడుతుంది. కళ్లకు తగినంత తేమ అందేందుకు రెప్పలు కొట్టడం చాలా అవసరం.సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన బరువు నిర్వహించడం వల్ల కంటి చూపుపై ప్రభావం చూపించే సమస్యలను నివారించవచ్చు. ఇది కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ముఖ్యమైనదిగా ఉంటుంది.ప్రతి 20 నిమిషాలకు స్క్రీన్ల నుండి విరామం తీసుకోవడం కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది. డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో ఈ విరామాలు చాలా అవసరం. ఇలా విరామాలు తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది.తగినంత విశ్రాంతి పొందడం ముఖ్యంగా బాగా నిద్రపోవడం కంటి ఆరోగ్యానికి ఎంతో ముఖ్యం. కళ్ళకు అవసరమైన విశ్రాంతి దొరికితే.. దృష్టి పదును పెరుగుతుంది.డిజిటల్ కంటి ఒత్తిడిని తగ్గించడంలో 20-20-20 నియమం చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడడం కంటికి ఉపశమనం కలిగిస్తుంది.క్రమమైన శారీరక శ్రమ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఇది కంటి కణజాలాలకు అవసరమైన పోషకాలను అందించడానికి ఉపయోగపడుతుంది. దీంతో కంటి ఆరోగ్యం మెరుగవుతుంది.


Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL/2021/81079 ,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com